
# GOVERNMENT DEGREE COLLEGE
## BHADRACHALAM

**BHADRADRI KOTHAGUDEM DISTRICT,**
**TELANGANA STATE**

# DEPARTMENT OF CHEMISTRY



## CAREER COUNSELLING

## 2021-2022

Scanned with CamScanner

Govt. Degree College . Bhadrachalam

Department of Chemistry

Circular

Dt: 17-02-22

Department of chemistry, GDC, BCM is Planning to conduct a Career Counselling Programme On 17-02-22.

The Resource Person for this Programme is Prof. Hanumanth ; chemistry Department, Kakatiya University, warangal. So all the Students are requested to attend the Programme without fail.

Time : 2-4pm.

Date : 17-02-22

Venue : Biological Science C- class Room

Govt. Degree College * BHADRACHALAM.

Incharge

# Career Counselling

## Report :

Department of Chemistry has Organised a Career Counselling Programme on 17-02-22 for B.Sc Students..

The Career Prospects of Students who Pursue Chemistry are on par with Software industry . interms of salaries and Vacancies

This Programme encouraged B.Sc Students for their future Studies, set targets.

The goal of the Program is to teach Students to monitor and take Charge of their learning.

1)

2)

Govt. Degree College * BHADRACHALAM. *

Scanned with CamScanner





Scanned with CamScanner

# కెమిస్ట్రీతో ఎన్నో అవకాశాలు

'ఎంసెట్‌లో మంచి మార్కులు వచ్చాయా? అయితే ఇంజినీర్‌ని చేద్దాం.. లేకపోతే బైపీసీలో మార్కులొచ్చాయా.. డాక్టర్‌ని చేసేద్దాం..' ఇలా ఉంటున్నాయి తల్లిదండ్రుల మాటలు. లేకపోతే ఏ ఎంపీసీనో, ఎంబీపీసీనో చేయించేస్తే ఎమ్ఎన్‌సీలో ఉద్యోగాలు సంపాదించి లక్షలు కూడబెట్టేయొచ్చు అనుకుంటున్నారు. అంతేకానీ ఈ మధ్యకాలంలో ఎమ్ఎస్‌సీ చేసేవాళ్ల సంఖ్య చాలా తగ్గింది. మిగతా సబ్జెక్టుల మాట ఎలా ఉన్నా.. కెమిస్ట్రీకి ఆదరణ కరువైంది నేడి అక్షర సత్యం. దీనివల్ల మనం ఈ సభ్య సమాజానికి ఏం సందేశమిస్తున్నట్టు? ఎంతోమంది పరిశోధకులను భావితరాలకు అందివ్వలేకపోతున్నట్టే కదా! దీనికి కారణం కూడా లేకపోలేదు. ఈ సబ్జెక్టుపై సరైన అవగాహన లేకపోవడమే అంటున్నారు జయశ్రీ.

**ఒకటుందని :** కెమిస్ట్రీ ఈ మాట చెప్పగానే.. ఈతరం వాళ్లలో చాలామందికి హీరో, హీరోయిన్లే గుర్తొస్తారు. వారి మధ్య కెమిస్ట్రీ పండిందనే మాటను వాడటం వల్ల కెమిస్ట్రీ పదం అందరి నోట్లో నానుతూ వస్తున్నది. కానీ ఆ సబ్జెక్ట్ ఒకటుందనే విషయాన్ని చాలామంది పిల్లలు, వారి తల్లిదండ్రులూ మరిచారు. ఒకవేళ ఈ సబ్జెక్ట్ ఎంచుకున్నా ఏ లెక్చరర్‌గానో స్థిరపడాలనే అపోహ చాలామందిలో పోలేదు. అందుకే వాటిని నివృత్తి చేసే పనిలో పడింది జయశ్రీ. లెక్చరర్‌గానే చేయడం కాదు.. ఎన్నో ఫార్మా కంపెనీలు మన దగ్గర ఉన్నాయి. వారికి టెక్నికల్ బేస్ తెలిసిన కెమిస్ట్రీ స్టూడెంట్స్ అవసరం చాలా ఉంది. కానీ ఈ మధ్య కాలంలో కెమిస్ట్రీ ఎంచుకునే వాళ్లు దేంట్లో సీటు దొరక్క, ఏదో ఒక పీజీ అనుకునే వచ్చే వాళ్ల సంఖ్య ఎక్కువైపోతుందంటున్నారిమె. డిగ్రీలో కెమిస్ట్రీ చదివిన వాళ్లకి కూడా మంచి అవకాశాలు ఉన్నాయంటున్నది.

**తిరిగి ఇవ్వాలి :** ఒకప్పుడు యూనివర్సిటీ ల్యాబ్ దగ్గర నుంచి వెళుతున్నారంటే కెమికల్స్ వాసనలు గుప్పుమనేవి. కానీ ఇప్పుడు ఆ కళ లేదు. జేఎన్‌టీయూలో కొద్దిగా అడ్వాన్స్‌డ్ పరికరాలు ఉన్నాయి. దానివల్ల ఇక్కడ కొంత పరిశోధన జరుగుతున్నదంటున్నారు జయశ్రీ. సమాజం నుంచి మనం కొంత నేర్చుకున్నాం. తిరిగి ఇచ్చేయాలనే భావన మనలో కలుగాలి. అదే భావన తనలో కలిగిందంటున్నది జయశ్రీ. కెమిస్ట్రీ చదివిన పిల్లల కోసం ప్రత్యేకంగా ఒక వెబ్‌సైట్ లాంచ్ చేశారు. అదే tscst.in. ఇందులో ట్రెండ్ సెట్టింగ్ ఇనిషియేటివ్ అనే సబ్‌గ్రూప్ ఉంటుంది. దీని ద్వారా డిగ్రీ, పీజీ(కెమిస్ట్రీ) పూర్తి చేసిన వాళ్లు ఇందులో రిజిస్టర్ చేసుకొని తమ రెజ్యూమె పెట్టొచ్చు. ఏవైనా రిక్రూట్‌మెంట్స్ ఉన్నాయంటే వెంటనే వాళ్లకి మెసేజ్ వస్తుంది. ఆ డ్రైవ్‌లో పాల్గొని ఉద్యోగాల్ని సంపాదించొచ్చన్నమాట. ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి ఆ వెబ్‌సైట్ డిజైన్ చేయించి విద్యార్థులకు తన వంతు బాధ్యతగా ఉద్యోగాలు ఇప్పించే పనిలో ఉంది జయశ్రీ.



**రిక్రూట్‌మెంట్ డ్రైవ్:**

మాది నల్గొండ జిల్లా సూర్యాపేట తాలుక అనిరెడ్డి గూడెం. వ్యవసాయ కుటుంబమే అయినా నాన్న బాగా చదువుకున్నారు. బోటనీలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఆయన ప్రోత్సాహం వల్లే నేనింత ఎదిగానని చెప్పొచ్చు. ఆయన లెక్చరర్‌గా, ఎస్‌జీ కాలేజికి ప్రిన్సిపాల్‌గా చేసి రిటైర్ అయ్యారు. నేను చదివినదానికి సార్థకత కలిగించడమే లక్ష్యంగా పెట్టుకున్నాను. పిల్లలు చదువుతున్నారనే కానీ.. వారికి సబ్జెక్ట్ మీద అవగాహన కరువైతున్నది. అందుకోసం ఎన్నో కాన్ఫరెన్స్‌లు నిర్వహించా. ఈ నెలలో ఒక రిక్రూట్‌మెంట్ డ్రైవ్ కూడా చేయబోతున్నాం. దానికోసం మా వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకుంటే చాలు' అంటున్నది జయశ్రీ.

**బ్యాలెన్సింగ్ :** కెమిస్ట్రీ అంటే లైఫ్.. లైఫ్ అంటే కెమిస్ట్రీ అనుకునే రకం జయశ్రీ. చిన్నప్పటి నుంచే ఈ అభిప్రాయం ఉండేది. ఇంటర్‌లో ఫిజిక్స్ తర్వాత కెమిస్ట్రీ అంటే ఇష్టం ఏర్పడింది. డిగ్రీ వచ్చాక చేస్తే కెమిస్ట్రీలోనే పీజీ, పీహెచ్‌డీ చేయాలనే నిర్ణయానికి వచ్చింది. అలాగే కష్టపడి చదివింది. పీజీ ఎంట్రెన్స్‌లో కెమిస్ట్రీలో 6వ ర్యాంకు వచ్చింది. వేరే వాటిలో కూడా మంచి ర్యాంకులు వచ్చాయి. కానీ కెమిస్ట్రీ చేయాలనే సంకల్పంతో అందులోనే పీజీ ఆ తర్వాత పీహెచ్‌డీ కూడా పూర్తి చేసింది. అయితే ఈ చదువుకు మధ్యలో పెళ్లి అడ్డొచ్చింది. అయినా ఆమె జిజ్ఞాసను గుర్తించిన భర్త ప్రోత్సహించడంతో ఈ గెలుపు సాధ్యమైందంటున్నది జయశ్రీ. చదువు పూర్తయ్యాక కొన్ని రోజులు ఏవీ కాలేజీలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా పనిచేసింది. అక్కడి నుంచి జేఎన్‌టీయూలో 2010లో ప్రొఫెసర్‌గా కెరీర్ మలుపు తీసుకుంది. రెండు సంవత్సరాల క్రితం సెంట్రల్ కెమికల్ సైన్స్ అండ్ టెక్నాలజీ అధిపతిరాలిగా నియమితులయింది.

**అనేక అవార్డులు :** కేవలం ప్రొఫెసర్‌గా పనులు చేస్తే సరిపోదనుకుంది జయశ్రీ. అందుకే స్టూడెంట్స్‌తో కలిసి నేషనల్, ఇంటర్నేషనల్‌గా 160 జనరల్స్ పబ్లిష్ చేయించింది. అందులో యాంటీ క్యాన్సర్ మీద చేసిన రీసెర్చ్, నాచురల్ ప్రొడక్ట్స్ మీద చేసిన పరిశోధనలు ఆమెకు మంచి పేరు తెచ్చి పెట్టాయి. పైగా ఆమె దగ్గరకు పీహెచ్‌డీ ఫెలోషిప్‌లకి వచ్చే వాళ్ల సంఖ్య కూడా ఎక్కువే. స్టూడెంట్స్‌కి కౌన్సెలింగ్‌లు ఇవ్వడం, విద్యార్థుల సమస్యలను తీర్చడంలో ఎప్పుడూ ముందుంటుంది. ఈమె సేవలకు కేంద్ర ప్రభుత్వం నుంచి 'బెస్ట్ టీచర్' అవార్డు, 'భారత్ శిక్ష రత్న' గ్లోబల్ సొసైటీ నుంచి, ఫెలో ఆఫ్ తెలంగాణ అకాడమీ నుంచి కూడా అవార్డు అందుకున్నారు జయశ్రీ. ఇప్పుడు కెమిస్ట్రీలో చేసిన, చేస్తున్న సేవలను గుర్తించి రాయల్ సొసైటీ నుంచి కూడా అవార్డు అందుకున్నారు. దీనివల్ల తన బాధ్యత మరింత పెరిగిందంటున్నారు జయశ్రీ.